ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 14: విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోరక్ష ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్సారెస్పీ గార్డెన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన విశ్వ హిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశ సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమ్మేళనంలో వీహెచ్‌పీ జిల్లా సభ్యులు పోహార్ తుక్కారాం, గోనె భూమయ్య, నందయ్య, మర్రి భాస్కర్, వేములవాడ రాజశేఖర్, బెజ్జారపు మురళి, గుండు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీట్ తెరుస్తాం

మారుతీనగర్, సెప్టెంబర్ 14: మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీట్ తెరుస్తామని సీఐ నిరంజన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమానికి డీఎస్పీ ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే మెట్‌పల్లిలో 96 మంది, మల్లాపూర్‌లో 42 మంది, ఇబ్రహీంపట్నంలో 37 మందిని ఆయా తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేశామన్నారు. కొత్తగా ఎవరైనా నిమజ్జన కార్యక్రమంలో అల్లరి చేస్తే రౌడీ షీట్ తెరుస్తామని, డీజే నిర్వాహకులు సౌండ్ బాక్స్‌లు ఇస్తే సీజ్ చేసి, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా అయ్యప్ప గుడి నుంచి పాతబస్టాండ్ మీదుగా వట్టివాగు వరకు వన్‌వే ఉంటుందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు మూసివేసి వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

సభ్యత్వ నమోదు

కథలాపూర్, సెప్టెంబర్ 14: బీజేపీ సభ్యత్వ నమోదుపై నాయకులు దృష్టిసారించాలని పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, జిల్లా సత్యం, కాసోజి ప్రతాప్, జీవన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి హోమం

కథలాపూర్, సెప్టెంబర్ 14: చింతకుంట లోని సత్యానందాశ్రమంలో శనివారం భక్తులు లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం శ్రీవిశోకతీర్థస్వామి భక్తులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో అర్చకుడు వినోద్, భక్తులు అమృతమ్మ, రమాదేవి, సంగీత, లలిత, మధురిమ, లహరి, విజయ, సులోచన పాల్గొన్నారు.

మల్యాల: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను సన్మానిస్తున్న గణేశ్ మండపం నిర్వాహకులు

మేడిపల్లి: భీమారంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

ప్రత్యేక పూజలు .. అన్నదానాలు

- భక్తులతో కిటకిటలాడిన గణేశ్ మండపాలు
- గ్రామాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

కోరుట్ల, సెప్టెంబర్ 14: పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పలు గణేశ్ మండపాల వద్ద శనివారం నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద గణేశుడికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. స్థానిక సంకల్ప విఘ్నేశ్వరాలయంలో శివ పార్వతుల కల్యాణం జరిపించగా, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు, దీపాలంకరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, సెప్టెంబర్ 14: మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల్లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, పోతారం సహకార సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, నాయకులు గడ్డం రాజేశం, మిట్టపల్లి దశరథం, పోతురాజు శ్రీనివాస్, మీస రమేశ్, రంజిత్, ఆసం శివకుమార్, చిన్న దుర్గయ్య, నరసింహారెడ్డి, గుండేటి సంతోష్, తాటిపాముల రాజేందర్, చందు, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల(కొడిమ్యాల), సెప్టెంబర్ 14: కొడిమ్యాలలో వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మధు రాధాకృష్ణశర్మ, భైరి వెంకటి, శ్రీనివాస్, కొమురవెల్లి రాకేశ్, ఏనుగు ఆదిరెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 14: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో భరత్‌నగర్ యువసేన వినాయక మండపం వద్ద గణపతి హోమం నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో యూత్ అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షుడు ఏశాల సతీశ్, కోశాధికారి రాకేశ్, భక్తులు పాల్గొన్నారు.

మల్లాపూర్, సెప్టెంబర్ 14: మల్లాపూర్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద భక్తులకు అన్నదానం, పద్మశాలీ యువజన సంఘం వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మేడిపల్లి, సెప్టెంబర్ 14: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన లయన్స్ యూత్ సభ్యులు జగిత్యాల పట్టణంలోని వాల్మీకి అనాథాశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 14 : జోగిన్‌పల్లిలోని శ్రీరామాంజనేయ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకుడు వెంకటి, భక్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్14: సారంగాపూర్ మండలం రేచపల్లి, మ్యాడారం తండా, లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, బట్టపల్లి, అర్పల్లి, సారంగాపూర్, బీర్‌పూర్, తుంగూర్, మంగెళ, కమ్మునూర్, తదితర గ్రామాల్లోని గణేశ్ మండపాల వద్ద భజన, కుంకుమ పూజలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 14 : పట్టణంలో మహదేవ్‌సేనా, గణేశ్ యువసేన, కాశీభాగ్ యువసేన, స్నేహసేన యూత్, శివాజీ యూత్ క్లబ్, వందేమాతరం యూత్, శభాష్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గణేశ్ మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. దుబ్బవాడలోని స్నేహసేనయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముస్లింలు హాజరై భక్తులకు మినరల్ వాటర్ అందజేశారు. బాలకిషన్‌నగర్‌లోని వినాయక మండపంలో సామూహిక కుంకుమార్చన చేశారు. శ్రీ వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వెండి వినాయకుడికి ఫల పంచామృతాభిషేకాలు, తదితర ప్రత్యేక పూజలు చేశారు. వాసవీగార్డెన్‌లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, బీఆర్ఎస్‌వై నేత ఒజ్జెల శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, రమేశ్, ప్రవీణ్, ప్రసాద్, మహేశ్, తులసీదాస్, శ్రీకాంత్, హరిబాబు, నవీన్, కృష్ణ, ఆర్యవైశ్య, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

సారంగాపూర్, సెప్టెంబర్14: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని సీడీపీవో మమత పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా శనివారం సారంగాపూర్ రైతువేదిక ఆవరణలో పోషకాహార ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. బాలింతలకు, కిశోర బాలికలకు రక్త హీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రాహుల్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు లత, శైలజ, నీలిమ, ఆండాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 14: అయిలాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. కూరగాయల మార్కెట్‌లోని వినాయక మండపాల వద్దకు అంగన్‌వాడీ టీచర్లు వెళ్లి పోషకాహారంపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, యూత్ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 14: పట్టణంలోని మార్కండేయ వీధికాలనీ, మోచి బజార్, గోవిందగిరి కాలనీ, పద్మపురి వాడ, కాముడి పెంట, నకాశివాడ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసంలో భాగంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు గంగమణి, రజిత, సునీత, నీలిమా, సరిత, లక్ష్మి, సుజాత, రమాదేవి, శారద పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో మమత

ఎన్నారైల సంక్షేమంపై సమావేశం

జగిత్యాల, సెప్టెంబర్ 14: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమంపై బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు, గల్ఫ్ వలసల నిపుణులు, అధికారులతో సచివాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, తదితరులు హాజరై తమ అభిప్రాయాలు తెలిపారు.

బాలపెల్లిలో గొర్రెలు, మేకల సర్వే

జగిత్యాల, సెప్టెంబర్ 14: బాలపెల్లిలో శనివారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పూర్ణచందర్ గొర్రెలు, మేకల వివరాలను సేకరించి భారత పశుధాన్ యాప్‌లో నమోదు చేశారు. గ్రామంలో 2084 గొర్రెలు, 324 మేకలు ఉన్నట్లు గుర్తించారు.

ఉపాధ్యాయుల బదిలీ

పెగడపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న 15 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. కాగా, 13 మంది ఉపాధ్యాయులు బదిలీపై ఇక్కడకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

కేంద్రప్రభుత్వ బీమా సీనియర్ సిటిజన్లకు ధీమా

జగిత్యాల, సెప్టెంబర్ 14: కేంద్ర మంత్రి వర్గం ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమై 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు వైద్యం కోసం ప్రత్యేక బీమా కల్పిస్తామని నిర్ణయించి, సామాజిక భరోసాకు నాంది పలికిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో శనివారం 'సీనియర్ సిటిజన్లకు అనారోగ్య సమస్యలు, బీమా సౌకర్యం' అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, తమ అసోసియేషన్ సర్వే మేరకు జిల్లాలో 50 వేల మందికి కేంద్ర బీమాతో లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పీసీ హన్మంతు రెడ్డి, ఎండీ యాకూబ్, కోరుట్ల, జగిత్యాల డివిజన్ల అధ్యక్షులు పబ్బా శివానందం, రాజేశ్వర్, నాయకులు సతీశ్ రాజు, విఠల్, సత్యనారాయణ, దేవేందర్ రావు, కొండాపూర్ యాకూబ్, నారాయణ, బుచ్చిరెడ్డి, కండ్లే గంగాధర్, ఉప్పుగళ్ల మురళీధర్, సింగం గంగాధర్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పూజా సామగ్రి విక్రయానికి బహిరంగ వేలం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 14: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ శివారు గండిహనుమాన్ ఆలయంలో పూజా సామగ్రి విక్రయానికి సోమవారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలయ ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు రూ. 20 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య శిబిరం

మారుతీనగర్, సెప్టెంబర్ 14: పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి సూచించారు. శనివారం ఎస్సారెస్పీ క్యాంప్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, చిన్నారులకు టీకాలతో పాటు మందులు అందజేశారు. వాతావరణంలో మార్పులతో చిన్నారులకు ప్రబలే అంటువ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లులకు వివరించారు. ఇక్కడ ఏఎన్ఎం రజిత, అంగన్‌వాడీ టీచర్ సుమలత, చిన్నారుల తల్లులు, తదితరులున్నారు.

గండి హనుమాన్ ఆలయ అభివృద్ధికి విరాళాలు

సారంగాపూర్, సెప్టెంబర్14: రేచపల్లి గ్రామంలోని గండి హనుమాన్ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు తమవంతుగా విరాళాలు అందజేస్తున్నారు. మున్నూరుకాపు యూత్ ఆధ్వర్యంలో శనివారం రూ. 21,116 అందజేశారు. మున్నూరుకాపు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో అదనపు కలెక్టర్ పూజలు

సారంగాపూర్: ఆలయంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్ కుటుంబ సభ్యులు

ధర్మపురి, సెప్టెంబర్ 14: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం సిబ్బంది సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం పండితులు ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. పూజల అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఇక్కడ ఆలయ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్14: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మేడిపల్లి, సెప్టెంబర్ 14: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఆకు నర్సింహులు (బద్రి) కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 42,500 ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, కాంగ్రెస్ నాయకులు శనివారం లబ్ధిదారు కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముస్కెం జలంధర్, రాజేశ్, నాగరాజు, ఎండీ అన్వర్, కృష్ణ, ప్రేమ్‌సాగర్, భూమేశ్, రమేశ్, నారాయణ, ఎర్రన్న, శంకర్, హన్మంతు, జాఫర్, గంగాధర్, కొండయ్య, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, తదితరులు

జగిత్యాల, సెప్టెంబర్ 14: జూబ్లీ హిల్స్‌లోని కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, మున్సిపల్ మాజీ చైర్మన్లు నాగభూషణం, లక్ష్మణ్, తదితరులున్నారు.

ఘనంగా ఓనం వేడుకలు

జగిత్యాల, సెప్టెంబర్ 14: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో శనివారం ఓనం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికరావు, అజిత, కేరళ ఉపాధ్యాయులు మోలి బీజు, రాజేశ్, అనురాజ్, మొబిన్ పాల్గొన్నారు.

కస్తూర్బా ప్రత్యేకాధికారిగా పద్మ

పెగడపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల ఇన్‌చార్జి ప్రత్యేకాధికారిగా పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

ఆకట్టుకుంటున్న 'మత్స్య గణపతి'

ప్రత్యేక అలంకరణలో ఆకట్టుకుంటున్న మత్స్య గణపతి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 14: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో కొలువుదీరిన 'మత్స్య గణపతి' భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. దూదితో తయారు చేసిన హిమాలయ పర్వతాల మధ్య మత్స్యావతారంలో ప్రతిష్ఠించిన గణపతిని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, మండపం వద్ద శనివారం లింగాభిషేకం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

బాలికల జట్టుకు కప్ అందజేస్తున్న నిర్వాహకులు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 14: మండలంలోని వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్ క్రీడా ప్రాంగణంలో మూడు రోజులుగా జరిగిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. అండర్-14 బాలికల విభాగం ఖోఖోలో వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్, బండలింగాపూర్ జడ్పీహెచ్ఎస్, కబడ్డీలో మెట్‌పల్లి అక్షర హైస్కూల్, బండలింగాపూర్ జడ్పీహెచ్ఎస్, వాలీబాల్‌లో మెట్‌పల్లి ఎంజేపీ, జగ్గసాగర్ జడ్పీహెచ్ఎస్ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. బాలుర విభాగం ఖోఖోలో వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్, వేంపేట జడ్పీహెచ్ఎస్, కబడ్డీలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, నిఖిల్ భరత్ హైస్కూల్, వాలీబాల్‌లో మెట్‌పల్లి ఎంజేపీ(న్యూ), మెట్‌పల్లి ఎస్వీఎస్ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-17 బాలికల విభాగం ఖోఖోలో వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల జట్లు, కబడ్డీలో జగ్గసాగర్ జడ్పీహెచ్ఎస్, మెట్‌పల్లి ఎస్వీఎస్, వాలీబాల్‌లో మెట్‌పల్లి ఎంజేపీ, జగ్గసాగర్ జడ్పీహెచ్ఎస్ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. బాలుర విభాగంలో ఖోఖోలో వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్, మెట్‌పల్లి ఎంజేపీ(ఓల్డ్), కబడ్డీలో మెట్‌పల్లి ఎంజేపీ(ఓల్డ్), విజ్డమ్ హైస్కూల్, వాలీబాల్‌లో పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల, మెట్‌పల్లి మైనార్టీ గురుకుల పాఠశాల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. అలాగే, అథ్లెటిక్స్ పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా, విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, వెల్లుల్ల హెచ్ఎం రవీందర్, పీడీ కొమురయ్య, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు పరిహారం చెక్కులు అందజేత

వెల్గటూర్, సెప్టెంబర్ 14: ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపునకు గురై పరిహారం అందక మిగిలిపోయిన చెగ్యాం గ్రామానికి చెందిన 126 మందికి రూ. 18 కోట్ల విలువైన పరిహారం చెక్కులను శనివారం ధర్మారంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇప్పటికీ మిగిలిపోయిన వారు ఉంటే పూర్తి స్థాయిలో పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి ఎంపీ వంశీ, నాయకులు శైలేందర్‌రెడ్డి, రంగు తిరుపతిగౌడ్, జితేందర్‌రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఎల్లంపల్లి ముంపు బాధితులకు రూ.18 కోట్ల విలువైన చెక్కును అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తదితరులు

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 14: రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.

విద్యార్థులకు అభినందన

కోరుట్ల, సెప్టెంబర్ 14: పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చారు. వివిధ క్రీడా విభాగాల్లో సత్తా చాటిన పలువురు విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం పాఠశాల వ్యవస్థాపకుడు తుమ్మనపల్లి సత్యనారాయణ, కరస్పాండెంట్ మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్ గంగాధర్, పీఈటీలు గౌతమి, అనసూర్య అభినందించారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం